## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,సిద్దిపేట,కొత్తగూడెం  గురువారం 3 అక్టోబర్ 2024  పేజీలు : 6  వేల : 2.00


## బాపూఘాట్ లో మహాత్ముడికి నివాళి అర్పించిన సీఎం రేవంత్



**మన వార్త** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ రోజు ఉదయం లంగర్ హౌజ్ బాపూ ఘాట్ లో నివాళులు అర్పించారు.గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. సీఎం రేవంత్ తో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, సీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, వి. హనుమంతరావు, గుత్తా సుఖేందర్ రెడ్డి, కేకే తదితరులు బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు, స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును గుర్తు చేసుకున్నారు. బాపూ ఆశయాలే భారత దేశ భవిష్యత్తుకు మార్గదర్శకాలంటూ కొనియాడారు. అనంతరం బాపూఘాట్‌లో గాంధీని స్మరిస్తూ ఏర్పాటు చేసిన కచేరీని సీఎం రేవంత్ రెడ్డి తిలకించారు. బాపూఘాట్ కు వచ్చిన విద్యార్థులను కలిసి కరచాలనం చేశారు. బాగా చదువుకుని.. రేపటి పౌరులుగా దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు.

## జార్ఖండ్‌లో రైల్వేట్రాక్ పేల్చివేత
## తప్పిన పెను ప్రమాదం..!



**మన వార్త** జార్ఖండ్ సాహిబ్‌గంజ్‌లో గుర్తు తెలియని దుండగులు రైల్వేటాక్‌ను పేల్చివేశారు. దీంతో ఆ మార్గంలో రైళ్లరాకపోలకు అంతరాయం కలుగుతున్నది.ఈ ఘటనలో ప్రాణ, ఆస్తినష్టం జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకుంటున్నారు. పేలుడు ఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. పేలుడులో కుట్రకోణంపై ఆరా తీస్తున్నారు. సాహిబ్‌గంజ్ జిల్లా బర్హైట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రంగ ఘుట్టు గ్రామ సమీపంలోని లాల్మాటియా నుంచి ఫర్కా వెళ్లే ఎంజీఆర్ రైల్వేలైన్‌పై గుర్తు తెలియని దుండగులు పేలుడు పదార్థాలను అమర్చి పేల్చివేశారు. ఈ ఘటనకు కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. పేలుడు కారణంగా పట్టాలు 39 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డాయి. రంగ గుట్టు గ్రామ సమీపంలోని పోల్ నంబర్ 40/1 సమీపంలో జరిగింది. ఎంజీఆర్ రైల్వేలైన్ చుట్టపక్కల గ్రామాల వరకు పేలుడు శబ్దం వినిపించింది. పేలుడు జరిగిన ట్రాక్ మార్గంలో 42/02 పోల్‌నంబర్ వద్ద బొగ్గుతో ఉన్న గూడ్స్ రైలు నిలిచి ఉన్నది.సమాచారం అందుకున్న ఎస్పీ అమిత్ కుమార్ సింగ్, బదర్వా డీఎస్పీ మంగళ్ సింగ్ జముదా, ఎన్టీపీసీ అసిస్టెంట్ ఇంజినీర్ షర్బత్ హుస్సేన్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ట్రాక్‌కు 15 మీటర్ల దూరంలో పేలుడుకు ఉపయోగించిన వైర్లను పోలీసులు గుర్తించారు. అసోంలోని నిషేధిత ఉగ్రవాద సంస్థ నేషనల్ సంతాల్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు ఈ ప్రాంతంలో చురుగ్గా ఉన్నట్లు సమాచారం. ఇది వారిపనేనా కావొచ్చనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు ఎస్పీ అమిత్ కుమార్ తెలిపారు. పేలుడుకు ఏం వినియోగించారో తెలుసుకునేందుకు ఎఫ్ఎస్ఎల్ రప్పించారు. త్వరలోనే పూర్తి వివరాలు బయటకు వస్తాయని పోలీసులు పేర్కొంటున్నారు. ఇటీవల రైలు ట్రాక్‌లపై ఇనుప స్తంభాలు, సిలిండర్లను పెట్టి రైలుకు ముప్పు కలిగించేందుకు కుట్ర చేసిన విషయం తెలిసిందే. తాజాగా ట్రాక్ పేల్చివేయడం ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో భారత్ అలర్ట్
## భారతీయులకు కీలక ఆదేశాలు



**మన వార్త** ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌పై ఇరాన్ క్షిపణులతో దాడి చేసింది. నివేదికల ప్రకారం, ఇరాన్ ఇజ్రాయెల్‌పై 200 కంటే ఎక్కువ క్షిపణులను ప్రయోగించింది. ఇరాన్ దాడిపై అమెరికా అంతకుముందే అలర్ట్ చేసింది.ఈ హెచ్చరికను దృష్టిలో ఉంచుకుని, ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న తన పౌరులకు భారతదేశం ఒక సలహా జారీ చేసింది. ఈ ముందుజాగ్రత్త సలహాలో అక్కడ నివసిస్తున్న భారతీయులను సురక్షిత ప్రదేశాలలో ఉండాలని భారతదేశం కోరింది.అయితే ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంతో అప్రమత్తమైన భారత్.. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయులకు ఇండియన్ ఎంబసీ హెచ్చరికలు జారీ చేసింది. ఎవరూ బయటకు రావొద్దని రాయబారి కార్యాలయం సూచించింది టెల్అవీవ్‌లో జాగ్రత్తగా ఉండాలని భారతీయులకు అలర్ట్ వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం టచ్‌లో ఉందని, అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని భారత్ తెలిపింది. భారతదేశం కూడా హెల్ప్‌లైన్ నంబర్‌ను జారీ చేసింది. ఇజ్రాయెల్‌లో 32 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇరాన్ క్షిపణి దాడికి ముందు పౌరులందరూ బాంబు షెల్టర్లకు వెళ్లినట్లు సమాచారం.ఈ యుద్ధం కారణంగా విమాన రాకపోకలపై కూడా అలర్ట్ అయ్యింది. పశ్చిమాసియా మీదుగా విమానాల రాకపోకలను దేశాలు రద్దు చేసుకుంటున్నాయి. జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానం తిరుగుపయనం అయ్యింది. అలాగే జర్మనీ విమానం హైదరాబాద్ వస్తుండగా మధ్యలోనే వెనక్కి వెళ్లిపోయింది.ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా..ఇరాన్ దాడులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్‌ను రక్షించడంలో, ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకున్న క్షిపణులను కూల్చివేయడంలో సహాయం చేయాలని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ యూఎస్ మిలిటరీని ఆదేశించారు. ఇజ్రాయెల్‌పై క్షిపణులను ప్రయోగించాలని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశించినట్లు ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు గతంలో పేర్కొన్నారు. ఎలాంటి ప్రతీకార చర్యకైనా టెహ్రాన్ పూర్తిగా సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు.

## పూల జాతర షురూ
### బతుకమ్మ ఆడిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ




పూల జాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక మన బతుకమ్మ పండుగ వచ్చేసింది. రాష్ట్రంలో పూల జాతర షురూవైంది. ఉరూ...వాడవాడలా సంబురంగా మొదలైంది. పెత్రామాస నుంచి మొదలు దసరాకు ముందు వరకు పల్లె, పట్నం ఉయ్యాల పాటలతో మారుమోగనున్నాయి.ఆడబిడ్డల ఆటలకు యావత్ తెలంగాణ ఊగిపోనుంది. ఎంగిలిపూల బతుకమ్మతో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పూల సంబురం కలర్ ఫుల్ గా జరగనుంది. స్కూళ్లు, కాలేజీలకు కూడా సెలవులు ప్రకటించడంతో అంతటా పండుగ వాతావరణం నెలకొంది. ఇవాళ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన జాతర సద్దుల బతుకమ్మతో ముగియనుంది. హైదరాబాద్ తో పాటు రాష్ట్రమంతటా బతుకమ్మసంబురాలు వైభవంగా మొదలయ్యాయి. గల్లీలన్ని ఆడబిడ్డల ఆట పాటలతో నేలంతా మురిసిపోతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్ లో బతుకమ్మ సంబురాలు నిర్వహించింది. ఈ వేడుకలకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు సీతక్క. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు బతుకమ్మ ఆడుతూ కనువిందు చేశారు. మహిళలతో కలిసి మంత్రి సీతక్క పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. బతుకమ్మ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వరంగల్ లోని తోట మైదానంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సత్యశారద దేవి. తొమ్మిది రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది రాష్ట్ర సర్కార్.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## హైడ్రాకు హై పవర్స్.. గవర్నర్ ఆమోదం



హైడ్రాకు విశేష అధికారాలు కల్పించేలా ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని రాజ్భవన్ వర్గాలు వెల్లడించాయి.జీహెచ్ యంసీ చట్టం 1955లో 374బి సెక్షన్ చేరుస్తూ గౌట్ ఆర్డినెన్స్ జారీ చేసింది. ఒఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ హైడ్రాకు సర్వాధికారాలు కల్పించేలా ఈ చట్టాన్ని రూపొందించారు.

## తిరుమల నిత్య అన్నదాన కేంద్రంలో
### భక్తులతో కలిసి భోజనం చేసిన పవన్ కళ్యాణ్



పవన్ కళ్యాణ్ తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నదాన కేంద్రంని సందర్శించారు పవన్ కళ్యాణ్.తిరుమల నిత్యాన్నదాన కేంద్రంలో భక్తులతో కలిసి భోజనం చేశారు.అనంతరం అక్కడ సేవ చేసేవారితో మాట్లాడి వారిని అభినందించారు పవన్. దీంతో ఈ ఫోటోలు వైరల్ గా మారాయి.

# మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**మహబబ్ నగర్. అక్టోబర్ 02. (మన వార్త ప్రతినిధి)**
జాతిపిత మహాత్మాగాంధీ , లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా వారి ఆశయాలను కొనసాగిద్దాం అని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్ ను స్విచ్ ఆన్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, సిజె బెనహర్, ఆజ్మత్ ఆలి, నవనీత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. అక్టోబర్ 02. (మన వార్త ప్రతినిధి) :**
అనారోగ్యంతో బాధపడుతూ మహబూబ్ నగర్ పట్టణం లోని సాన్వి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహబూబ్ నగర్ మండలం మాచన్ పల్లి కి చెందిన చంద్రారెడ్డిని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. అనంతరం డాక్టర్లను అడిగి చంద్రారెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మల్లు నర్సింహ్మారెడ్డి, లక్ష్మణ్ యాదవ్, రాజు బాయ్ , శ్రీనివాస్ యాదవ్, తదితరులు ఉన్నారు

# కరంచంద్ గాంధీకి ఎమ్మెల్యే ఘన నివాళి



**జహీరాబాద్, అక్టోబర్ 2 (మన వార్త):**
స్వాతంత్ర ఉద్యమ నాయకులు కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్ రావు గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులతో కలిసి గాంధీకి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, పిఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, అబ్దుల్లా, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ను సద్వినియోగం చేసుకోండి..



**-కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్ మేనేజర్ రామారావు..**
**హుజురాబాద్, అక్టోబర్2( మన వార్త ప్రతినిధి )**
హుజురాబాద్ డిపో పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, ముల్కనూర్, పొత్కపల్లి,వావిలాల, గుంపుల కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాలలోని చిరు వ్యాపారస్తులు వినియోగదారులు టీ జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏటీఎం రామారావు తెలిపారు. ఈ సర్వీస్ ద్వారా మీ యొక్క వస్తువులు (పార్సెల్ )చాలా వేగంగా, భద్రంగా, మీకు చేరువగా చాలా తక్కువ ఖర్చుతో అందజేస్తామని తెలియజేశారు సమాచారం కోసం ఏజెంట్ల ఫోన్ నెంబర్స్ హుజురాబాద్ 9281471199, జమ్మికుంట:9014365236, ముల్కనూర్ :7680090027, పొత్కపల్లి :7981169996 వావిలాల:9849013185, గుంపుల:9701314308, కాల్వ శ్రీరాంపూర్ :9494729420, మరింత సమాచారం కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్ర మౌళి :9154298559 లను సంప్రదించాలని కోరినారు.

# మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూల మాల





**మహబూబ్ నగర్. అక్టోబర్ 02.(మన వార్త ప్రతినిధి) :**
మహాత్మా గాంధీ, మరియు లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి సందర్భంగా డీఐజీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, మరియు లాల్ బహదూర్ శాస్త్రి గార్ల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించిన జోగులాంబ జోన్ - 7 డి.ఐ.జి .ఎల్.ఎస్.చౌహాన్, ఐపీఎస్, మరియు జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ .ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింసా సిద్ధాంతాలను గుర్తుచేస్తూ, మహాత్మా గాంధీని స్మరించుకున్నారు. గాంధీ ఆశయాలు, ప్రధానంగా సత్యం, అహింసా మార్గాలు, పోలీస్ వ్యవస్థలో అనుసరించాల్సిన విలువలు అని గుర్తు చేశారు.పోలీసులు ప్రజలకి సేవ చేయడంలో నిబద్ధతతో ఉండాలని, గాంధీజీ స్ఫూర్తిని ప్రతిరోజు తమ పనిలో చూపించాలని సూచించారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ, మరియు లాల్ బహదూర్ శాస్త్రి గార్లకు చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ .డి జానకి ఐపీఎస్ .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డి సి ఆర్ బి డి ఎస్ పి రమణా రెడ్డి, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బందికి అందరూ పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిరస్మరణీయులు నాయిని యాదగిరి



**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద బుదవారం రాష్ట్ర పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలలు వేసి అనంతరం లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిరస్మరణీయులు అని వారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం జరిగిందని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాలరావు పంతులు, ప్రభాకర్, నాయిని తిరుపతి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షుడు రాజు, కరుణాకర్ కీసర ప్రభాకర్ వెంకటేష్, ఆంజనేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చెందిన ప్రాంతం గాంధీనగర్ :ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,02,(మన వార్త)** 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లో గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ సమస్యలన్నిటికీ హింసనే పరిష్కారం కాదని అహింసతో దేనినైనా జయించవచ్చని ప్రపంచానికి చాటిన మహనీయుడు మహాత్మ గాంధీ అని అన్నారు.కుల మతాలకతీతంగా ప్రేమానురాగాలతో అందరి ఐకమత్యంతో అభివృద్ధి చెందిన ప్రాంతం గాంధీనగర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, గాంధీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్దా రాఘవులు, సీనియర్ నాయకులు ఖాజామియా,ఎల్లయ్య,పాషా బాయ్,లక్ష్మీనాథ్,జలీల్ ఖాన్, అబ్దుల్ ఖాదర్,సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్,సీనియర్లు బాలయ్య, రాములు,సాయి గౌడ్,తిమ్మయ్య, విజయ్,ఆనంద్,ఎర్వ సాయి కిరణ్, శ్రీనివాస్,అల్లు తదితరులు పాల్గొన్నారు.

# అహింసా వాది అందరి ఆదర్శప్రాయుడు జాతిపిత మహాత్మా గాంధీ



**-బిమహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించిన....**
**-పంచాయితీ సెక్రటరీ రాంచందర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి...**
**గండీడ్. అక్టోబర్ 02 . (మన వార్త ప్రతినిధి) :**
గాంధీ జయంతి సందర్భంగా గండీడ్ మండల కేంద్రంలోని కొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్ముడి చిత్రపటానికి మాజీ సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పంచాయితీ సెక్రటరీ మాట్లాడుతూ.స్వాతంత్ర్య పేరు చెబితే చాలు గుర్తొచ్చేది మహాత్మా గాంధీనే,తన ప్రాణాన్ని సైతం స్వాతంత్రం కోసమే అర్పించారని. అందుకే గాంధీ జయంతిని స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పంచాయతీ సెక్రెటరీ రాంచందర్ పేర్కొన్నారు...సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి భారత జాతికి స్వేచ్ఛా,స్వాతంత్ర్యం అందించిన మన జాతిపిత అని రామచందర్ కొనియాడారు.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.స్వాతంత్రోద్యమంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటిష్ పాలకులన పారదొలిన గొప్ప అహింసా వాది మహాత్ముడని,ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడేందుకు యువత కట్టుబడి ఉండాలన్నారు.అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను శాల్వాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ రాంచందర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ కుర్మయ్య మాలేకాడి వెంకటయ్య బదుల రాజు శాఖ వెంకటయ్య అంగన్వాడి టీచర్లు రామేశ్వరి విద్యా కమిటీ చైర్మన్ రామలక్ష్మి ఆశా వర్కర్లు భగవంతమ్మ శైలజ మల్టీపర్పస్ వర్కర్లు బత్తుల శ్రీశైలం ఎముక హనుమంతు కిందింటి పవన్ కుమార్ కిందింటి అంజలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



**-పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత జగ్గయ్యగారి శేఖర్....**
**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం కోమడిబండ లోని అటవీ ప్రాంతంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో తుంకుంట నర్సారెడ్డి అటవీశాఖ అధికారి లతో కలిసి విత్తనాలను చల్లారు ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని వారు చేస్తున్న సేవలు చాలా అద్భుతమని, ఇవి విత్తనాలను అడవిలో చల్లడం అనే ఆలోచన అభినందనీయమని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం చాలా సంతోషమని, మొక్కలు నాటడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని వారన్నారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్లబ్ వారి ఆదేశానుసారం కస్తూర్బా గాంధీ కళాశాల విద్యార్థినీలు తయారుచేసిన 30000 సీడ్ బాల్స్ ను గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అటవీ శాఖ అధికారి సహకారంతో తమ ప్రియతమ నేత నర్సారెడ్డి గారి ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ ను అడవిలో చల్లడం ఆనందంగా ఉందని ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం మా వాసవి క్లబ్ ద్వారా చేయడం మేం అదృష్టంగా భావిస్తున్నామని ఈ అద్భుతమైన కార్యక్రమానికి సహకరించిన మా వాసవి క్లబ్ సభ్యులకు, మెంబర్లకు ,ఆర్యవైశ్య సోదరులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ , మతిన్ ,సిద్ది నవీన్, గంగిశెట్టి ఉమేష్ ,బుస్స నితీష్, ఉప్పల చంద్రశేఖర్ , బుస్స సిద్దేశ్వర్ ,ఉప్పల కృష్ణమూర్తి, హనుమన్ శ్రీనివాస్ ,ఉప్పల శ్రీనివాస్ ,సిద్ధి రామచంద్రం, గంగ రమేష్, కాశీనాథ్ ,బేల్దే శంకర్ ,నంగునూరు సత్యనారాయణ ,బండ శ్రీనివాస్, కైలాస ప్రశాంత్, సిరిపురం సత్యనారాయణ ,పడకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# చేబర్తి లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి గ్రామంలో బుదవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆరిఫా, కార్యదర్శి సిద్ధేశ్వర్, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉప సర్పంచ్ స్వామి,మాజీ కో ఆప్షన్ సభ్యులు గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ మహాత్మా గాంధీ చిరస్మరణీయుడు అని, అహింస మార్గంతో విదేశీ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి చేయడంలో ముఖ్య భూమిక పోషించిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో అందరం నడవాలని, వారు చూపిన బాటలో యువత పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం,నాయకులు సంజీవ్,జయరాం,ఆంజనేయులు, బాల నర్సయ్య,తోట బాలకృష్ణ,కొత్త శ్రీనివాస్, గుడాల నరేష్,నవీన్,తోట గంగాధర్, గ్యార నవీన్, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,అంగన్వాడీ,టీచర్లు,ఆశ వర్కర్లు,యూత్ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుని పరామర్శించిన వనమా రాఘవ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 2 (మన వార్త ప్రతినిధి)**
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ గ్రామంలో ప్రముఖ లిబి.ఆర్.ఎస్ నాయకుడు నవభారత్ ఆనంద్ కు ఇటీవల రోడ్ యాక్సిడెంట్లో కాలు ఫ్రాక్చర్ అయినది.. లిబి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావువారి ఇంటికి వెళ్లి పరామర్శించి,, వారు చికిత్స పొందుతున్న డాక్టర్ గారితో ఫోన్ ద్వారా మాట్లాడి ఆనంద్ఆరోగ్య పరిస్థితి గురించి.. అడిగి తెలుసుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా లివనమా రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఆనంద్ మాకు అత్యంత ఆప్తుడు అని,, మా కుటుంబానికి ఎంతో కావలసిన వ్యక్తి అని,, చెబుతూ,, వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని అందించి త్వరగా కోలుకోవాలని జాగ్రత్తలు చెప్పడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో లిటిఆర్ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య వీరన్న, పట్టణ అధ్యక్షులు గుగులోత్ రాంబాబు,మహిళా నాయకురాలు బట్టు మంజుల,దినేష్, హరి, యాకేష్, కౌశిక్తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే శాబీర్ పాషా పుట్టినరోజు శాలువాతో సత్కరించిన మహిళలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 2( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పుట్టినరోజు సందర్భంగా వారి ఇంటి వద్ద మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మహిళలు. ఈ కార్యక్రమంలో ధర్మ, అంబేద్కర్, సురేందర్, కరిష రత్నకుమారి, షాహిన్, భాగ్యలక్ష్మి, పొలమూరు ధనలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, షమీమ్, వీణ, కైసర్, రేణిగుంట్ల లక్ష్మి, శాంతి, బుజ్జమ్మ, సమ్మక్క, రమ, శ్రీరాముల విజయలక్ష్మి, లావణ్య, సుజాత, మానస తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,02,(మన వార్త)** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల, ప్రగతి నగర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మల వేసి నివాళులర్పించారు మరియు 126 డివిజన్ జగద్గిరిగుట్ట డివిజన్ లోని మహాత్మగాంధీ రక్త దాన శిభిరంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దమ్మని శ్రవణ్ కుమార్, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్, రంగారావు, కోలన్ రాజశేఖర్ రెడ్డి, గణేష్, కృష్ణ రెడ్డి, నాగారాజు, సతీష్ బాబు, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, ఖలీమ్ ,బలప్ప, రఫాత్, రాంచందర్ నాయక్, వీర బాబు, మల్లికార్జున్, రవి, కృష్ణ గౌడ్, రషీద్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి మరియు మహిళా నాయకులు లక్ష్మి, చంద్రకళ , స్వాతి, కౌసల్య మరియు తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తా ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్. అక్టోబర్ 02. (మన వార్త ప్రతినిధి):**
గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపైన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తునని , గౌడ కమ్యునిటీ హాల్ పునరుద్ధరణ కు సహకరిస్తానని, అలాగే నిరుపయోగంగా ఉన్న గౌడ హాస్టల్ భవనాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు అందరూ కలిసి రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సత్తూర్ వెంకట స్వామి గౌడ్, వెంకటేష్ గౌడ్, సాయన్న గౌడ్, రవీందర్ గౌడ్ , లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, వెంకటేష్ గౌడ్, నారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణకుమార్ గౌడ్, బాలరాజు గౌడ్ మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజున ఉపాధి హామీ గ్రామ సభ



**ఇల్లంతకుంట అక్టోబర్ 02 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు.)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో గాంధి జయంతి పురస్కరించుకొని గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-2026 సంవత్సరమునకు సరిపడే లేబర్ బడ్జెట్ ప్రణాళిక తయారు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి,ఎంపిడిఓ శశికళ పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ,మాజీ సర్పంచ్ చల్ల నారాయణ,మాజీ ఎంపీటీసీ పుష్పలత,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒల్లాల రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):**
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను జమ్మికుంట లో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మహాత్ముని విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ స్వప్నా కోటి,కమిషనర్ మహమ్మద్ అయజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస నినాదంతో అఖండ భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడని వారు కొనియాడారు. అంటరానితనాన్ని రూపుమాపి నవభారత నిర్మాణం కోసం కలలుగన్న స్వాప్నికుడని పేర్కొన్నారు.నేటి ఆధునిక సమాజంలో అన్ని ప్రజాస్వామ్య దేశాలు గాంధీ మహాత్ముడు చూపిన ఆదర్శాలను పాటిస్తాయన్నారు.పల్లెలు దేశానికి పట్టుగొమ్మలని అవి అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లని, గాంధీ చూపిన మార్గంలో యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ స్వప్నా కోటి,కమిషనర్ మహమ్మద్ అయజ్, కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలు...




**కరీంనగర్,అక్టోబర్02( మన వార్త ప్రతినిధి):**
సమాచార హక్కు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతిపిత మాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఉన్న గాంధీ విగ్రహానికి సమాచార హక్కు విజ్ఞాన సమితి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ సత్యాగ్రహమే అహింస మార్గంతోనే పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ప్రతి ఒక్కరు మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు స్వరాజ్ , సతీష్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అహింస ద్వారా ఎలా జీవించాలో తెలిపిన గొప్ప అహింసవాది గాంధీజీ ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్,అక్టోబర్,02,(మన వార్త)** మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా 126 - జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్యవైశ్య సంఘం భవనంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ప్రేమ, సత్యం,అహింస అనే మూడు ఆయుధాల ద్వారా ఎదుటి వారి ప్రేమను ఎలా పొందవచ్చో ప్రపంచానికి చాటిన గొప్ప అహింస వాది మహాత్మా గాంధీ.దేశ స్వతంత్రంలో ఆయన చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, దాసు, ప్రభాకర్, విఠల్, భాస్కర్ రెడ్డి, అశోక్, బ్రహ్మానంద చారి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్త, ప్రధాన కార్యదర్శి తీరాల శ్రీనివాస్ గుప్త, కోశాధికారి దొంతుల అన్నయ్య, యూత్ ప్రెసిడెంట్ పి. నరేష్ కుమార్, వేణు, రమాకాంత్, సంఘం సభ్యులు, మహిళా విభాగం అధ్యక్షురాలు జయశ్రీ, పాలకవర్గం సభ్యులు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రేగూరి ప్రవీణ్ గుప్తా,అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా,దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



**వేములవాడ అక్టోబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలో విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని,పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉండే శాంతి భద్రతల సమస్యలు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్షించి వాటికి గల కారణాలు అడిగి తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.స్టేషన్ నందు పని చేస్తున్న సిబ్బందిని నామినల్ రోల్ ఆధారంగా సిబ్బంది ఏయే ఏయే విధులు నిర్వర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్, ఎస్.ఐ అంజయ్య ఉన్నారు.

## సోషల్ మీడియాలో 100 కొట్టు మేకను పట్టు అనే క్యాప్షన్ తో అమాయక ప్రజలను మోసం




**వేములవాడ అక్టోబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
దసరా పండుగ సందర్భంగా సోషల్ మీడియాలో 100 కొట్టు మేకను పట్టు అనే క్యాప్షన్ తో అమాయక ప్రజల వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తూ మేక, రైస్ కుక్కర్, కోళ్లు, పట్టుచీర, 10 గ్రాముల వెండి నాణం అను బహుమతులు ఇస్తామని మోసం చేస్తున్న శ్రీకాంత్, ప్రశాంత్, మహేందర్, వెంకటేష్ మరియు స్వామి అను వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు ఎవరు చీటీలు, ప్రైజ్ మనీ ల పేరుతో మోసపోవద్దని కోరుతున్నాము.ఇటువంటివి మరేమైనా ఉంటే మా దృష్టికి తీసుకొని వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎఎస్పీ మేడం తెలిపినారు.

# ఎన్పిఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె నరసింహులు




**జహీరాబాద్, అక్టోబర్ 2 (మన వార్త):** జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న 23 రకాల సమస్యల పరిష్కారానికి ఉద్యమం చేస్తానని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు అన్నారు. జిల్లాలలో జరిగిన మహ సభలో నర్సింలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పెన్షన్ పెంపు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్, స్వయం ఉపాధి రుణాలు, చట్టాల అమలు కోసం పోరాటాలు చేస్తామని అన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వికలాంగులకు చేరే విదంగా కృషి చేస్తానని అన్నారు. వికలాంగుల చట్టాలపై అవగాహనా కల్పించి చైతన్యం చేస్తామని, ప్రభుత్వం వికలాంగులకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయాని నర్సింలు అన్నారు.

# సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రన్...



**హుజురాబాద్, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):**
సాహితి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ రాముల కుమార్ ఆదేశాల మేరకు బుధవారం హుజురాబాద్ పట్టణంలో నేషనల్ యాంటీ డ్రగ్ డే సందర్భంగా అవేర్నెస్ కార్యక్రమం 2కె రన్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్,పట్టణ సీఐ తిరుమల్ గౌడ్ జండా ఊపి మారథన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి ఆరోగ్యాలను పాడు చేసుకుని జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని అటువంటి యువతను మంచి మార్గాలు నడపడం కోసం సాహితి ఫౌండేషన్ చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి కుటుంబాలకు ఆసరాగా లేకుండా జీవితాలను అందాకారం చేసుకుంటున్నారని అన్నారు. సమాజాన్ని రక్షించాల్సిన విద్యార్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అటువంటి యువతకు మార్గదర్శకంగా సాహితి ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా టూకే రన్ లో గెలుపొందిన సభ్యులకు ఫౌండేషన్ కోఆర్డినేటర్లు మెమొంటో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,సాహితి ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొలిపాక రమేష్, ఫౌండేషన్ కోఆర్డినేటర్లు ఏనుగు మహిపాల్ రెడ్డి, కొండం శ్రీధర్ రెడ్డి, సంతోష్, మహమ్మద్ అంకుష్, కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మహేష్, ప్రశాంత్, 200 మంది వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజు పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



**జహీరాబాద్, అక్టోబర్ 2( మన వార్త):** గాంధీ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఓ ఉద్యోగి సన్మానించారు. మొగుడం పల్లి మండల పరిధి ధనసిరి ప్రభుత్వ పాఠశాలలో ఉ పాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న యం మల్లయ్య స్వామి గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లయ్య స్వామి మాట్లాడుతూ రోజు కోడి కూయక ముందే గ్రామంలోని ప్రతి వాడ, గల్లీ ని శుభ్రం చేస్తూ, వారి సొంత పనులను కూడా పక్కన నెట్టి వృత్తినే ధ్యేయంగా, జలుబు, జ్వరం అని తేడా లేకుండా గ్రామ శుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యాయులు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎదవాడి కష్టాలు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది




**-సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 2 (మన వార్త ప్రతినిధి )**
వేపపలగడ్డ గ్రామ శాఖ మహాసభ కొంపెల్లి ఐలయ్య గారి అధ్యక్షతన జరిగింది ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ప్రపంచంలో మూడో వంతు కమ్యూనిజం ఉందని మొన్న జరిగిన శ్రీలంక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించిందని బూర్జో పార్టీలు మాయమాటలు చెప్పి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా బూర్జువ ప్రభుత్వాలు మోడీ ప్రభుత్వం సెంటిమెంటు పేరుతో మూడోసారి అధికారానికి వచ్చిందని చాలా తక్కువ సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని భారత దేశ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న జమ్మిలి ఎన్నికలు రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని ఈ సమయంలో సీతారాం ఏచూరి లాంటి మేధావి లేకపోవడం ఒక సిపిఎం పార్టీ మాత్రమే కాకుండా యావత్ భారతదేశానికే నష్టమని హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇల్లు కూలిస్తే సహించబోమని. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు సిద్ధం కావాలని సిపిఎం గ్రామ శాఖ మహాసభల్లో ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా గారు పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర శ్రీనివాసరావు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ ఉడుగుల శ్రీకాంత్ జగన్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు




**హన్మకొండ అక్టోబర్ 2(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ నక్కలగుట్ట నందు పాఠశాల ప్రిన్సిపాల్ వంగల అలేఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ మరియు దసరా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ స్కూల్స్ డీజీఎం రిజ్వానా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ పండుగ అంటే మహిళలకు బతుకమ్మ గుర్తుకొస్తుందని తెలియజేశారు,మహిళలు బతుకమ్మ పండుగను సంప్రదాయంగా పూలతో జరుపుకునే ఏకైక పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ స్కూల్స్ కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, హారిక,శిరీష, ఏవో నాగరాజు, పిఈటి చిర్ర సుమన్ గౌడ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అని తెలిపారు.

## గాంధీ చౌరస్తాలో బతుకమ్మ పూల సందడి..



**జమ్మికుంట, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బతుకమ్మ పూల కొనుగోలు తో సందడిగా మారింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బతుకమ్మ పూల కోసం పెద్ద ఎత్తున వచ్చిన కొనుగోలుదారులతో గాంధీ చౌరస్తా వద్ద సందడి నెలకొంది ప్రకృతిని పువ్వులను దేవతలుగా కొలుస్తా తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మ పండుగ సంబరాలు రానే వచ్చాయి. సబ్బండ వర్గాలు ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ తెలంగాణ మహిళల సంస్కృతికి అద్దం పట్టే పూల పండుగ బతుకమ్మ పండుగ ప్రారంభమైంది. బతుకమ్మ ను పేర్చడానికి అవసరమయ్యే సామాగ్రి ని కొనుగోలు కోసం గాంధీ చౌరస్తాలో సందడి నెలకొంది.

## వేములవాడ రాజన్న సేవలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య



**వేములవాడ, అక్టోబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య కుటుంబ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచన మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలను ఆశీర్వచనాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే నాయిని ని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ కు లేదు



**హన్మకొండ అక్టోబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఎమ్మెల్యే నాయిని రాజేందర్ 30సం నుండి ప్రజలకు అందు బాటలో ఉంటున్న నాయకుడు అవినీతి మచ్చ లేని నాయకుడు నాయిని రాజేందర్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి పవన్ అన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలిచాక హనుమకొండ కు కావాల్సిన నిధులు తెచ్చి వరదల వచ్చిన ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం లో చోరువ తీసుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చుసిన వ్యక్తి.అలాగే నాయిని రాజేందర్ కు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది అని బి ఆర్ ఎస్ నాయకులు జిర్ణించుకో లేక పోతున్నారు.ఇప్పటికైన విమర్శలు చేయడం మానుకొని ఉండాలని కోరారు. గతంలో మీరు చేసింది ప్రజలు ఎప్పుడు మర్చిపోరు అని అన్నారు.

## గాదె వినిల్ జ్ఞాపకార్థంగా హెల్మెట్ పంపిణీ చేసిన కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్




**హన్మకొండ అక్టోబర్ 2(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు మరియు ఎస్సై రావెళ్ళ. రామారావు ఆధ్వర్యంలో గాదె . అరుణ్ వారి అన్నయ్య గాదె. వినిల్ పుటిన రోజు సందర్భంగా హెల్మెట్ పంపిణీ జరగడం జరిగింది. గాదే. వినిల్ ప్రమాద శాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇలాంటి మరణాలు రోడ్డు ప్రమాదాలు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వలె అనీ భావించి వాల అన్నయ్య లాగా ఎవరు ఇలా కాకూడదని ఆయన జ్ఞాపకార్థంగా కాజీపేట ట్రాపిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు గారు మరియు ట్రాపిక్ ఎస్సై రావెళ్ల రామారావు ఆధ్వర్యంలో రోడ్డు మీది వెళ్లే కుటుంబాలకు కు హెల్మెట్ లు పంచడం జరిగింది. కచ్చితంగా హెల్మెట్ అన్నది ప్రమాదము సంభవించకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి సంవత్సరము రోడ్డు ప్రమాదాల పైన అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జరగాలని వాళ్ళ మిత్రబృందంతో ఈ కార్యక్రమం ని పూర్తి గాదె అరుణ్ మరియు తమ మిత్రులతో కలసి అంబేద్కర్ సర్కిల్ సెంటర్లో హెల్మెట్లు పంచడం జరిగింది దీనికి సంబంధించి ప్రయాణికులు చాలా సంతోషం వ్యక్తంపరచారు అందరికో స్ఫూర్తిని కలిగించింది.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు



**గంభీరావుపేట అక్టోబర్ 2,మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్షతన జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో సత్యం అహింస వంటి విధానాలతో ప్రత్యేకమైన వ్యక్తిగా నిలిచి అహింసా మార్గం తో అనేక ఉద్యమాల లో పాల్గొని మన దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి భారత జాతిపితగాను ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలిచిన అతని యొక్క జీవితాన్ని చరిత్రను కొనియాడారు విద్యార్థులంతా అతని బాటలో నడవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతేర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అవొపా ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ....

**వేములవాడ అక్టోబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

బుధవారం రోజున గాంధీ జయంతిని పురస్కరించుకుని అవొపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో వేములవాడ గాంధీ నగర్ లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని వారి మార్గంలో నడవడం వారి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత ఆర్యవైశ్యులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఆమెటి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ మద్ది సత్యనారాయణ హాస్పిటల్ సూపరిండెంట్ పెంచలయ్య, అనిల్ కుమార్,కార్యవర్గ సభ్యులు సిద్ధం శెట్టి వేణు, రేగురి అశోక్, మాడిశెట్టి కృపాల్, మాడిశెట్టి మహేష్, కముటాల శివకుమార్,కటకం శ్రీనివాస్,నరాల శ్రీనివాస్, దైత సతీష్,మణికంఠ పాల్గొన్నారు.

## మహనీయునికి నివాళులర్పించిన డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్



**హసన్ పర్తి అక్టోబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బి ర్ స్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజిని కాంత్ మరియు డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల సాధనకై పోరాట మార్గాన్ని చూపినటువంటి ప్రపంచానికి హైహింస సత్యం సిద్ధాంతాలను అందించినటువంటి అనే మార్గంలో నడిచి మనకు స్వాతంత్రాన్ని ఇచ్చినటువంటి మహనీయులలో ఒకడైనటువంటి మహాత్మా గాంధీ గారిని గుర్తు చేసుకుంటూ వారి విగ్రహానికి నివాళులర్పించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు వల్లాల యాదగిరి, డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, బోడా యుగేందర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, వల్లాల గణేష్ ,ఆరెపల్లి శ్రావణ్, నదునూరి నాగరాజు, సారంగపాణి,వేల్పుల సాయికుమార్ యాదవ్,ఆకుల ప్రభాకర్, నల్ల కిరణ్, పాపిశెట్టి వినయ్, చంద్రకర్ రెడ్డి,జల్లి వరుణ్ సందేశ్, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ఇల్లందుకుంట లో ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు..



**–మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు..**

**అక్టోబర్ :2 : ఇల్లందకుంట ( మన వార్త ప్రతినిధి)**

బుధవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఇంగిలే రామారావు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో శాంతియుతంగా పోరాడి కొట్లాడిన భారతీయులకు స్వేచ్ఛా మరియు స్వాతంత్ర్యన్ని అందించిన మహనీయులు జాతిపిత మహాత్మా గాంధీ అని ఇంగిలే రామారావు అన్నారు. గాంధీజీ యొక్క 155 వ జయంతి సందర్భంగా గాంధి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే స్వాతంత్ర సమరయోధులు భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని లాల్ బహదూర్ గారి 120 వ జయంతి సందర్భంగా లాల్ బహదూర్ యొక్క చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్ నినాదంతో సైనిక పరంగా వ్యవసాయపరంగా పటిష్ట పరిచిన దార్శనికుడు అని తెలియ జేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమేష్, కిరణ్, మహేష్, గోపాల్ రెడ్డి, సాయి, రమేష్ ,రాజబాబు, రవికుమార్,ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట లో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



**గంభీరావుపేట అక్టోబర్ 2 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ పక్షాన మండల అధ్యక్షులు యుండి హమీద్ అద్వార్యంలో గంభీరావుపేట ఆవరణలో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించుకోవడం జరిగింది ,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ నాడు భారత దేశానికి పీడల వ్యవహరించిన ఆంగ్లేయుల అరాచక పాలనను దురాగతాలను శాంతియుత పోరాటంతొ తరిమికొట్టి ఈ దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని అందించినటువంటి మహానేత బాపూజీ, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ గారు ,వారి త్యాగాలను ఎప్పటికీ ఎవ్వరు మరువలేనివని ఈ సందర్భంగా వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో హమీద్ గారితో పాటు సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ శంకర్, సీనియర్ నాయకులు రాజ్వీర్, యవ నాయకులు, రాజశేఖర్ కోట లింగం,అక్క పెల్లి బాలయ్య, అజ్మీర భాస్కర్, చంద్రం యాదవ్,కొక్కురాజం, జంగం రాజులు,పెద్దివేని మల్లయ్య, లక్కం నాంపల్లి, ఎడబోయిన ప్రభాకర్, మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ



**–ఘనంగా బతుకమ్మ ఆడిన మహిళలు,చిన్నారులు.**

**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఎంగిలి పూలతో ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగను ఆర్ అండ్ ఆర్ కాలనీలో మహిళలు ఘనంగా నిర్వహించారు బుధవారం తొగుట మండలం పల్లెపహాడ్ గ్రామంలో మహిళలు చిన్నారులు బతుకమ్మ పేర్చి,ఆటలు ఆడారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహించే బతుకమ్మ పండుగను మొదటి రోజు నుండి తొమ్మిది రోజులు నిర్వహిస్తామన్నారు. ఎంగిలి పూలతో మొదలై సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి,తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, సాగనంపడం అణాదిగా వస్తుందన్నారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పేర్చి మహిళలంతా ఒక చేయుట చేరి ఆడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉదయం బతుకమ్మ పేర్చి ఒక్క చోట పెట్టి సమూహంగా,కలిసి స్నేహాభావంగా,ఆప్యాయంగా పలకరించుకునే ఏకైక పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం



**– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ అక్టోబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ని గాంధీజీ విగ్రహానికి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్రం సాధించి ప్రపంచానికి ఆదర్శంగా గాంధీజీ నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్ముని సేవలు చిరస్మరణీయం..



**– రాట్నం మీద నూలువడికిన ప్రణవ్...**

**జమ్మికుంట, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):**

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పి ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేయడానికి కృషి చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పాలకుల నుండి విముక్తికొరకు,సత్యమార్గంలో గాంధీ చేసిన సేవలు మరువలేనివనీ అన్నారు. అనంతరం జమ్మికుంట మండల పరిధిలోని వావిలాల గ్రామములో గల వావిలాల ఖాదీ గ్రామద్యోగ్ ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనీ,కార్మికులతో కలిసి రాట్నం మీద నూలు వడికారు. ఈ సందర్భంగా నిర్వహుకులు ప్రణవ్ కు స్వాగతం పలికారు. ప్రతీ ఏటా నిర్వహించే అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం యొక్క విశిష్టతను వివరించారు. గాంధీ ద్వారా నెలకొల్పబడిన ఈ ఖాదీ బండార్ సంస్థ 1929లో ప్రారంభంమై,1983లో మెట్ పల్లి నుండి విడిపోయి సొంత సంస్థాగా ఏర్పడిందనీ,తొలిసారిగా ఏర్పడిన ఈ సంస్థకు మాజీ ప్రధాని పివి నరసింహ రావు చైర్మన్ గా కొనసాగారు. తదనంతరం వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావ్ సుదీర్ఘ కాలంగా చైర్మన్ గా కొనసాగారనీ,ఖాదీ కమిషన్ ద్వారా అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఈ సంస్థ అభివృద్ధికి రాజేశ్వర్ రావు దోహదపడ్డారనీ తెలిపారు. ప్రజల్లోకి ఖాదీ యొక్క విశిష్టతను గ్రామ గ్రామాన తెలుసుకోవడానికి అఖండ సూత్ర యజ్ఞ కార్యక్రమం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆరు గ్రామాలకు సంబంధించిన తనుగుల చెరువును ప్రణవ్ సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మత్తడి పూర్తిగా దగ్ధం అయ్యిందని గ్రామస్తులు తెలుపగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. రైతులకు సంబంధించిన విషయం కావున ఎలాంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ అక్టోబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
గాంధీ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో లో గాంధీ నగర్ గాంధీ విగ్రహానికి పూల మాల లు వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధి గా గౌరవ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ మరియు మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మరియు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు రేణికింది అశోక్, ప్రధాన కార్య దర్శి నరాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త అనిల్, బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్కూరి శ్రీనివాస్,సత్రం అధ్యక్షులు బుస్సా శ్రీనివాస్, సత్రం ఫుడ్ కమిటీ చైర్మన్ బుస్సా దశరథం,పట్టణ మాజీ అధ్యక్షులు కటకం జనార్దన్,జిల్లా యువజన అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పైడి శ్రీనివాస్, ఆర్య వైశ్య వాడకట్టు అధ్యక్షులు, ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ఆరోగ్యానికి మెట్లు



**-డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**జహీరాబాద్, అక్టోబర్ 2 (మన వార్త):** పచ్చని చెట్లు మానవ జీవితానికి ఆరోగ్య మెట్లని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం ఝరసంఘం మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. పచ్చని చెట్లు మనిషి ఆరోగ్య జీవితానికి మెట్లని, చెట్ల ద్వారా వచ్చే ప్రాణ వాయువుతోనే మనిషి ఆరోగ్యంగా జీవించగలుగుతాడని, మనిషి ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించ గలుగుతాడని డిఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం ఎంపీడీఓ సుధాకర్, గ్రామీణ సిఐ జె హనుమంతు, ఎస్ఐ నరేష్, సాంఘిక సంక్షేమ వసతి గృహం అధికారి వెంకటేశం, ఏ ఎస్ఐ, కానిస్టేబుల్ లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు




**గంభీరావుపేట అక్టోబర్ 2 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట ఎస్సై శివకుమార్మండలంలో దుర్గమాత నవరాత్రులు సందర్భంగా గంభీరావుపేట ఎస్సై శివకుమార్ పత్రిక సమావేశం ద్వారా తెలియజేస్తూ అందరూ ప్రశాంతముగా దుర్గామాతా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని దుర్గామాతను పెట్టినప్పటి నుండి నిమజ్జనం వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి దుర్గామాత నిర్వాహకులకు తెలియజేశారు. %ణయి% లకు అనుమతి లేదు %ణజీ% లు పెడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని అందరూ భక్తిశ్రద్ధలతో దుర్గామాత ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలం కు చెందిన దుర్గామాత నిర్వాహకుల తోపాటు పోలీసు సిబ్బంది మరియు ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు

# గాంధీ విగ్రహానికి ఘన నివాళి..



**జమ్మికుంట, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):** మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్వతంత్ర పోరాటాని ముందుకు నడిపిన వ్యక్తి ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా పోరాటం, విదేశీ వస్తువుల తిరస్కరణమరియు గాంధీ నాయకత్వంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గాంధీ సేవలను కొనియాడారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహాత్మా గాంధీ సిద్ధాంతాలను వారి యొక్క ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని మరియు ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు చేనేత దుస్తులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, యేగ్గని శ్రీనివాస్, దొంగల భాస్కర్, బుర్ర కుమార్ గౌడ్, దేవేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో "బొడ్డెమ్మ " బతుకమ్మ వేడుకలు ప్రారంభం



**చందుర్తి అక్టోబర్ 02 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
చందుర్తి మండలంలోని కిష్టంపేట గ్రామం లో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. చైతన్య యూత్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగగా, మహిళలు అందరు ఒకే రంగు చీరాలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. తొమ్మిది రోజులపాటు తొమ్మిది రకాల నైవేద్యాలతో తెలంగాణ అంతటా, బతుకమ్మ సందడి నెలకొంది. తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు గ్రామ స్థానిక చెరువులలో నిమజ్జనం చేస్తారు.

# రోడ్డును చదును చేపించిన కాంగ్రెస్ నాయకులు

**శంకరపట్నం,అక్టోబర్ 02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామం నుండి నల్లవెంకయ్యపల్లి మీదుగా కేశవపట్నం జాతీయ రహదారి వరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు మొరం పోయించి రోడ్డును చదును చేపించారు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా లొందలుగా మారి ఈ దారి గుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.ఈ విషయాన్ని ఇటీవల స్థానిక కాంగ్రెస్ నాయకులు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మొరం పోయించి రోడ్డును చదును చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు మొరం పోయించి రోడ్డును చదును చేపించారు.ఈ దారిగుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులకు ఘన సన్మానం



**శంకరపట్నం,అక్టోబర్ 02 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవం మరియు గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డికి మరియు ఇటీవల ఆయన సతీమణి మోతే భాగ్యలక్ష్మి ఎంపీటీసీ పదవీకాలం ఇటీవల ముగిసిన సందర్భంగా వారి ఇరువురు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. తెలంగాణ ఉద్యమంలో తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కకు పెట్టి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి కష్టపడిన మండలంలోని ఉద్యమకారుల ఫోరం నాయకులను కూడా శాలువాతో ఘనంగా సన్మానించి రాష్ట్ర కమిటీ ద్వారా విడుదలైన ప్రశంస పత్రాలను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ ఐల ప్రసన్న, మండల అధ్యక్షులు దేవునూరి అంకుస్, సీనియర్ ఉద్యమకారులు అంతం కృష్ణారెడ్డి,చిమిరాల శేషచారి, చెరుకు వెంకటేశం,గోపు మల్లేశం,వోడ్నాలా శ్రీనివాస్, రాసమల్ల శ్రీనివాస్,అల్వాల గోపి,నిమ్మశెట్టి వీరస్వామి, పచ్చిమట్ల సుధాకర్,రంగు శ్రీనివాస్,కల్లూరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు మైనంపల్లి స్థాయికి తగదు



**-కెసిఆర్ పట్ల గజ్వేల్ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం..**
**-కెసిఆర్, హరీష్ సారధ్యంలో ఆదర్శ జిల్లాగా సిద్దిపేట...**
**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మ%శీ%తరావు గజ్వేల్ నిర్వాసిత గ్రామాల్లో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన స్థాయికి తగవని, ముఖ్యంగా రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు తావు లేదని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ పట్ల గజ్వేల్ ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ఇందుకు మూడుసార్లు ఆయన భారీ మెజారిటీతో గెలుపొందడమే నిదర్శనమని అన్నారు. అలాగే నిర్వాసిత గ్రామాల్లో సైతం తమ పార్టీకి మెజార్టీ వచ్చిందని, సర్వం కోల్పోయిన నిర్వాసితులను బిఆర్ఎస్ ప్రభుత్వం చేతనైన సహాయం చేసిందని, హామీ ఇచ్చిన ప్యాకేజీలు వర్తింపజేసిందని తెలిపారు. అయినప్పటికీ కొందరు వివిధ కారణాలతో ప్యాకేజీ పొందలేకపోగా, తాము అధికారం కోల్పోవడంతో వారిని పూర్తిస్థాయిలో ఆదుకోలేకపోయినట్లు చెప్పారు. అలాగే రంగనాయక సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్, మల్లన్న సాగర్ వంటి శాశ్వత ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడంతో తాగునీరు, సాగునీటి సమస్యకు పరిష్కారం లభించగా, మాజీ మంత్రి హరీష్ రావు దత్తత తీసుకున్న కొల్గూరు ఎంతో అభివృద్ధి సాధించిందని, 147 మంది దళితులకు దళిత బంధు వర్తింపచేసి ఆ కుటుంబాలను ఆర్థికంగా తీర్చిదిద్దినట్లు స్పష్టం చేశారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీల వర్షం గుప్పించగా, ఆ హామీలపై నిలదీస్తారనే భయంతో ప్రజలను వారు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్నో విమర్శలు చేయగా, ప్రస్తుతం సాగునీరు అందిస్తుండడంతో కాంగ్రెస్ నేతల నోరు మూతబడినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులు సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేయగా, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మ%శీ%త రావు వాటిని తిరిగి సాధించి గజ్వేల్ ప్రజల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వివరించారు.

## పార్టీ కోసం కష్టపడ్డ ఎలక్షన్ రెడ్డిని కాదని టిడిపి టికెట్ ఇప్పించింది మైనంపల్లి కాదా అని ప్రశ్నించారు



**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బుధవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి నలుగురు ఎమ్మెల్యేలను గెలిపించిన అప్పటి డిసిసిబి చైర్మన్ ఎలక్షన్ రెడ్డిని కాదని 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతాప్ రెడ్డికి టిడిపి టికెట్ ఇప్పించిన ఘనత మైనంపల్లికి దక్కుతుందని అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న రాజకీయ గురువు హన్మ%శీ%త రావును విమర్శించడానికి మనసెలా వచ్చిందని నిలదీశారు. మైనంపల్లిని అడ్డుకుంటామని పేర్కొంటున్న ప్రతాప్ రెడ్డికి దమ్ముంటే రావాలని, అక్కడే చూసుకుందామని సవాల్ విసిరారు. గజ్వేల్ నియోజకవర్గానికి రూ 170 కోట్లు మంజూరయ్యాయని తప్పుదోవ పట్టిస్తున్న ప్రతాప్ రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి, ఫైనాన్షియల్ సాంక్షన్ చూపించాలని డిమాండ్ చేశారు. కేవలం ప్రొసీడింగ్ తో మభ్యపెట్టగా, గత ప్రభుత్వంలో ఇలాంటి ప్రొసీడింగులు ఇచ్చి తప్పుదోవ పట్టించినట్లు ఎద్దేవా చేశారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ల నిర్మాణంతో సర్వం కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాల్సిన అప్పటి సీఎం కేసీఆర్ అవేమీ పట్టించుకోలేదని స్పష్టం చేశారు. నిర్వాసితుల త్యాగాన్ని గుర్తించక పోవడంతో బాధితులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ రేకుల షెడ్లలో నివాసముంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతాపరెడ్డి ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, అందుకుగాను టిడిపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల పరిస్థితిని గుర్తు చేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గంలో 806 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు సిద్ధంగా ఉండగా, స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కెసిఆర్ సమయం ఇవ్వని కారణంగా నిరుపేద కుటుంబాలకు ఇవ్వలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మామ కేసీఆర్, అల్లుడు హరీష్ ల మధ్య తగువు పెట్టే ప్రయత్నం చేసిన సంఘటన గజ్వేల్ ప్రజలకు తెలిసిందేనని, అప్పుడే ప్రతాప్ రెడ్డి నీచ సంస్కృతిని ప్రజలు అర్థం చేసుకొని తగిన బుద్ధి చెప్పినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ఆయా మండలాల బాధ్యులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మోహన్, డిసిసిబి మాజీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**-ఫైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ సిఐ బి. సైదా అన్నారు.బుధవారం...**
**గజ్వేల్ అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి జీ మురళి)**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంబైండ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో ఎన్సిసి విద్యార్థులకు సైబర్ నేరలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు సామాజిక మాధ్యమాల్లో ప్రొఫైల్ పిక్చర్ గా తమ చిత్రాన్ని ఉంచుకోరాదన్నారు. అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు సమాధానం ఇవ్వవద్దన్నారు.ఒకవేళ సైబర్ నేరగాళ్ల వలలో పడితే భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రస్తుతం యువతను చెడుదారిలోకి వేలుతున్నరని, మరో సమస్య మత్తు పదార్థాలు సేవించడం అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారిని కౌన్సిలింగ్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. సైబర్ నేరాలు మత్తు పదార్థాల సేవనం మొదలైన మనకెందుకులే అనే ఉదాసీనత ఉండరాదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలిగినప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందని,ప్రజల కు అవగాహన కల్పించాలని ఎన్సిసి విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో 33 బెటాలియన్ సంగారెడ్డి ఆడం ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి ఎం ఎస్ రావు, సిఐ సైదా కి మెమెంటో తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్, రామ్ హరి ఎ ఏన్ ఓ, డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి, ఎన్సిసి క్యాడేట్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు



**-నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమాం...**
**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 02, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
స్వాతంత్ర్య సమర యోధుడు, జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో మహాత్మగాంధీ జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు జాతిపిత చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిరిసిల్ల లోని గాంధీ చౌక్ లో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి కలెక్టర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ నగర్ లో గాంధీ జయంతి కార్యక్రమం....



**వేములవాడ అక్టోబర్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ లో గాంధీ జయంతి కార్యక్రమం పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫుడ్ కమిటీ చైర్మన్ బుస దశరథం , పట్టణ మాజీ అధ్యక్షులు కటకం జనార్ధన్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు సిద్దం శెట్టి వేణు, అవొపా అధ్యక్షులు మహేష్, అభ్యుదయ సంఘాల అధ్యక్షులు మాడిశెట్టి మహేష్, సతీష్, మరియు ప్రధాన కార్యదర్శి దెబ్బేటి శ్రీనివాస్, శేఖర్, డాక్టర్ మద్ది సత్యనారాయణ, మరియు ఆర్యవైశ్య పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలు ఏర్పాటు..



**-.వరినరాల వరిశుభ్రత కలెక్టర్ ఆదేశాల వేరకు విద్యాలయాల్లో పనులు చేపట్టిన అధికారులు**

**వీర్నపల్లి, అక్టోబర్ 02, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు వీర్నపల్లి మండల పరిషత్ అధికారులు విద్యాలయాల ఆవరణలో పలు పనులు చేపట్టారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఆవరణ, బయట సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఆవరణ అంతా పరిశుభ్రంగా చేయించాలని మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డి, చెత్తాచెదారని తొలగించాలని సూచించారు. దీంతో ఎంపీడీవో రఘురాం, ఎంపీఓ వాజిద్ విద్యాలయాల్లో పనులు పూర్తి చేశారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం..




**-పట్టణ అభివృద్ధికి కార్మికులు ముఖ్య కారకులు.**

**జమ్మికుంట, అక్టోబర్ 02(మన వార్త ప్రతినిధి):** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు శాలువాలతో సత్కరించి మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోన సమయంలో ప్రతిరోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పట్టణ అభివృద్ధికి తోడ్పడ్డ వారిలో ముఖ్యమైన పాత్ర పోషించేది పారిశుధ్య కార్మికులు అన్నారు. పట్టణానికి చెందిన ప్రతి ఒక్కరు ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పట్టణంలోని శివాలయంలో శ్రమదానం నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు..



**ఇల్లంతకుంట అక్టోబర్ 02 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్న ఆడపడుచులు.తెలంగాణలో అతిపెద్ద పండుగైన బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్న పెద్ద తేడా లేకుండా ఆడపడుచులందరూ తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఆడారు.మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడుతున్నారు. బతుకమ్మ పండుగలో మొదటిరోజైన ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఆహ్లాదంగా సాగుతున్నాయి. తీరొక్క పూలతో అందంగా తీర్దిదిద్దిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడి పాడుతున్నారు.తెలంగాణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరాశక్తిని అరవిరిసిన సుమాల్లో దర్శిస్తూ,పాటలతో ప్రస్తుతిస్తూ పరవశించిపోతారు.9 రోజుల ఈ వేడుకలో తంగేడు,జిల్లేడు,గునుగు,బంతి,చేమంతి ఇలా ఎన్నెన్నో కుసుమాలు ఈ పండుగ కోసమే పూశాయా అనిపిస్తాయి.బతుకమ్మ పండుగను ఆధ్యాత్మిక సాధకులు సామూహిక శక్తి ఉపాసన గా ఆత్మచైతన్యానికి మేల్కొలుపుగా భావిస్తారు.

## శాంతి అహింస మార్గం చూపిన వ్యక్తి గాంధీ



**హసన్ పర్తి అక్టోబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశ ప్రజలకు శాంతి,అహింస మార్గాలను చూపిన వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెళ్లపల్లి తిరుపతి అన్నారు.హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి,నివాళులార్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస ఆయుధంగా,సత్యం,ధర్మం సైన్యంగా స్వాతంత్ర్య పోరాటంలో ఉపయోగించారని తెలిపారు.మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగా పాటిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కర్ణాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు గౌరు రాజిరెడ్డి, బండారి మొగిలి,తిరుపతిరెడ్డి, చందరాజు సంతోష్, లింగారెడ్డి, దేవేందర్,సురేష్, శ్రీనివాస్, రమేష్, నరేష్, వెంకటేష్, రాజయ్య,రవి,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు..



**వేములవాడ, అక్టోబర్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని సాయి నగర్ లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నివాసం వద్ద ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు,వేడుకల్లో పాల్గొని స్థానిక మహిళలతో కలసి బతుకమ్మ ఆడిన ప్రభుత్వ విప్ సతీమణి, మాజీ జడ్పీటీసీ ఆది వనజ.

## పండుగలకు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలి



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 02, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలకు అన్ని ఏర్పాట్లు ఘనంగా చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి డిపిఓ శేషాద్రి, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల్లోని ప్రతి గ్రామం వారిగాహా పారిశుధ్య పనులు, ఇంటి పన్ను వసూలు ఇతర అంశాలపై పంచాయతీ సెక్రెటరీ, ప్రత్యేక అధికారి, ఇతర అధికారులతోకలెక్టర్ చర్చించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ దసరా దీపావళి పండుగల సందర్భంగాహా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్చార్జిలు ఏమైనా సమస్యలు ఉంటే నేటి నుంచే వాటిని పరిష్కరిస్తూ పండగ నాటికి సరియైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఆయా వేడుకల కోసంగ్రామాల్లో ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రోజూ గ్రామాల్లో శానిటేషన్ పనులు నిర్వహించాలని, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని, సీసీ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా ఉ ండేలా చూడాలని పేర్కొన్నారు. వీధిలైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఇప్పటివరకు ఎన్ని పరిష్కరించారు? ఆయా మండలాల తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 5,017 దరఖాస్తులు రాగా, ఇప్పటిదాకా 857 పరిష్కరించామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రానున్న నెల రోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీవోలు సత్తయ్య, రాజేందర్, రఘురాం, తహసిల్దార్లు రాంచంద్రం, సురేష్, మారుతి రెడ్డి, ఎంపీఓ లు రాజు, బీరయ్య, వాజిద్, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

**హసన్ పర్తి అక్టోబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణలో ఉందన్నారు. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు.ఈ తొమ్మిది రోజుల పాటు తీరొక్క పువ్వులతో బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోనున్న ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువుల వద్ద ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉంటూ, చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## ఆటో డ్రైవర్లకు సిఐ కౌన్సిలింగ్..



**జమ్మికుంట, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):**ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పట్టణ సిఐ వరగంటి రవి సూచించారు.బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు, ఓనర్లకు నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ఆటో డ్రైవర్ల అందరూ విధిగా యూనిఫామ్ ధరించాలి, మద్యం సేవించి నడపకూడదు, అందరూ లైసెన్స్ కలిగి ఉండాలి, పరిమితికి మించి ఎక్కువ ప్రజలను ఎక్కించుకోరాదు, బస్టాండ్ దగ్గర, గాంధీ చౌరస్తా దగ్గర ఎక్కడపడితే అక్కడ ఆటోలు అడ్డదిడ్డంగా నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం గలిగిస్తూ ఆటోలు నిలుపరాదు, రాంగ్ పార్కింగ్ చేసినట్లయితే మరియు ప్రజలకి ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఆటో యజమానులు పాల్గొన్నారు.

## ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ లో బతుకమ్మ ఉత్సవాలు



**హసన్ పర్తి అక్టోబర్ 2(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలోబతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లుఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హారిక రెడ్డి తెలిపారు.అనంతరం మహిళా ఉపాధ్యాయినీలు,విద్యార్థినిలు కలిసి బతుకమ్మలను పేర్చి పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో,దాండియా నృత్యాలతో సందడిగా జరుపుకున్నారు.అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థిని,విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్,కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పూలని దేవతగా కొలిచే సంస్కృతి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని,ప్రతి ఇంట ఆడపడుచులు బతుకమ్మను అందంగా పేర్చేందుకు తాపత్రయపడతారని తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను కొలిచి సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హారిక రెడ్డి,అకాడమిక్ ఇంచార్జి వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు మధుకర్, కళ్యాణి, సారంగపాణి, వహీదా బేగం, అన్వేష్, షర్మిల, వెంకటేష్, రంజిత్, వినయ్ కుమార్, ఇంద్రాణి, రాహుల్ రాజ్, రాజ్ కుమార్, రూపా దేవి,శ్రీకాంత్, కృష్ణవేణి, శ్వేతా రెడ్డి,ప్రశాంత్, శ్వేత, ప్రవళిక, నవీన్, సాయి కళ్యాణ్,రజిత, శ్రీనివాస్, హర్షవర్ధన్, సంధ్య, సౌమ్య, అఖిల,స్వప్న, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ కాలనీ ఫేజ్ 2లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, అక్టోబర్3,(మనవార్త)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల లోని కాకతీయ కాలనీ ఫేస్2 లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగ. ప్రకృతిని,పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుంది. తర తరాలుగా మహిళా సామూహిక శక్తికి,ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ,ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ సందర్భంగా పల్లెలు పట్టణాలు బేధం లేకుండా మహిళలతో పిల్లా పాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుంది. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటా పాటలతో ఆనందోత్సాహాల నడుమ ఆడబిడ్డలు జరుపుకుంటారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ప్రార్థించారు. ఈ బతుకమ్మ సంబరాలలో కాలనీ ఉన్న మహిళలు అందరూ పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు..




**జమ్మికుంట, అక్టోబర్ 02( మన వార్త ప్రతినిధి):**
ప్రకృతిని పూజించే సంస్కృతి మన తెలంగాణది తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక బ్రతకమ్మ పండుగ. ప్రపంచంలో ఎక్కడైనా దేవుళ్ళను పూలతో పూజిస్తారు కానీ ప్రకృతిలో లభించే పూలను పూజించే ఏకైక సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలో ఉ ందని మున్సిపల్ వైస్ చైర్మన్ స్వప్నా కోటి అన్నారు.ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు జమ్మికుంట పట్టణం, మండలంలో ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో నాయిని చెరువు శివాలయం, కొత్తపల్లలో బతుకమ్మ ఏర్పాట్లు చేశారు.ప్రకృతిలో విరబూసిన పూలను తీసుకొచ్చి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు, పిల్లలు ఆటపాటలతో బతుకమ్మ ఆడుకున్నారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూప్రపంచంలో ఎక్కడైనా దేవుళ్ళను పూలతో పూజిస్తారు కానీ ప్రకృతిలో లభించే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని చెప్పారు.